క్లుప్తంగా

సామూహిక లలిత సహస్రనామ పారాయణం

దుద్యాల్: మండల పరిధి హకీంపేట్ గ్రామంలో శ్రీ రాకమకొండ వేంకటేశ్వర స్వామి, సరస్వతీ దేవి దేవాలయంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు ఉదయం ప్రత్యేక అభిషేకం చేసినట్లు ఆలయ ధర్మకర్తలు రాకం యాదయ్య, అరుణమ్మలు తెలిపారు. సహస్రనామం, భజన, అన్నమాచార్య సంకీర్తన కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కుల్కచర్ల: మండల పరిధి అంతారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజారోహణం, బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని నిర్వాహకులు తెలిపారు. 14వ తేదీ నుంచి 16 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

దుద్యాల్: గ్రామాల అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ అన్నారు. శనివారం మండల పరిధి ఈర్లపల్లి, నాన్య నాయక్‌తండాల్లో హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఈర్లపల్లి గ్రామంలో రూ.90 వేలు, సంత్రకుంట జీపీ పరిధి నాన్యనాయక్‌తండాలో రూ.90 వేలతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, పిట్ల మొగులయ్య, రాహుల్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే..

దుద్యాల్: బీజేపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యమని పార్టీ మండల యూత్ నాయకుడు శ్రీకాంత్ అన్నారు. మండల పరిధి హకీంపేట్‌లో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు యువత ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కమిటీ సభ్యులు శివకుమార్, శ్రీనివాస్, బలరాం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేయాలి

దుద్యాల్: గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరెందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి గౌరారంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బోగమోని సురేశ్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు.

అమ్మవారికి పల్లకీ సేవ



అమ్మవారిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తజనం

ధారూరు: దుర్గామాతకు శనివారం ధారూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పల్లకీ సేవ నిర్వహించారు. ఇందులో కేరళకు చెందిన డప్పుచప్పుళ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. పల్లకీ సేవ మండల కేంద్రంలోని అన్ని వీధుల గుండా బాలుర ఉన్నత పాఠశాల వరకు కొనసాగింది. గ్రామస్తుల సమక్షంలో పూజారులు కుమార స్వామి, చెన్న బసవయ్యస్వామీలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు.

బీటీరోడ్డుకు శంకుస్థాపన



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న రాజేశ్‌రెడ్డి తదితరులు

బొంరాస్‌పేట: మండల పరిధి బాపల్లితండా గ్రామపంచాయతీ సీత్యానాయక్‌తండాలో ఆదివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్‌రెడ్డి బీటీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, నాయకులు వెంకట్రాములు గౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సింహులు నాయుడు, మోత్యానాయక్, ధర్మేందర్ సింగ్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.



పెద్దేముల్: జనగాంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తదితరులు



పరిగి: శమీ పూజలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ తదితరులు



బషీరాబాద్: నిమజ్జనానికి ముందు నది వద్ద అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు



ధారూరు: నరకాసురుడి దహనం అనంతరం బాణసంచా కాల్చిన భక్తజనం

ఘనంగా విజయదశమి

దసరా వేడుకలు జిల్లాలో వైభవంగా ముగిశాయి. దేవీశరన్నవరాత్రోత్సవాల అనంతరం పదో రోజైన శనివారం భక్తజనం దుర్గామాత(రాజరాజేశ్వరిదేవి)కు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. వారివారి ఆయుధాలు, వాహనాలకు పూజలు చేశారు. అమ్మవారిని ఊరేగించారు. జమ్మిచెట్టుకు పూజలు చేశారు. ఒకరికి ఒకరు (బంగారం)గా భావించే జమ్మిని ఇచ్చిపుచ్చుకుంటూ అలైబలై చేసుకున్నారు. అనంతరం రాముడు రావణుసురిడిపై గెలిచిన సందర్భంగా రావణుడి ప్రతిమను దహనం చేసి, ఘనంగా విజయోత్సవం జరుపుకొన్నారు. మండపాల్లో కొలువైన అమ్మవారిని ఆటపాటలతో ఊరేగింపుగా తీసుకెళ్లి, గంగమ్మ ఒడికి చేర్చారు.

– సాక్షి, నెట్‌వర్క్



కొడంగల్ రూరల్: అమ్మవారి శోభాయాత్ర



అనంతగిరి: వికారాబాద్‌లో రావణ దహనం



మర్పల్లి: పంచలింగాలలో శమీ పూజలో భక్తులు



దారూరు: బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శమీ పూజలు చేస్తున్న భక్తజనం



తాండూరు రూరల్: కోటబాసుపల్లిలో శమీ పూజలు చేస్తున్న గ్రామస్తులు



బంట్వారం: ఇందోల్‌లో దుర్గాభవానీ మాత ఊరేగింపు



మర్పల్లి: పట్లూర్‌లో నిమజ్జన కోసం దుర్గమాత ఊరేగింపు



పరిగి: రావణ దహనం



పెద్దేముల్: జనగాంలో రావణ దహనం



బంట్వారం: కొత్లాపూర్‌లో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



పెద్దేముల్: జనగాంలో శమీ పూజలు చేస్తున్న పురోహితులు, గ్రామ పెద్దలు



దుద్యాల్: అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు



తాండూరు: బోనమ్మ దేవాలయంలో ప్రజాప్రతినిధులు, నేతల పూజలు



కొడంగల్: శమీ పూజలు చేస్తున్న దేశ్‌ముఖ్ కుటుంబ సభ్యులు



దోమ: జమ్మిచెట్టుకు పూజ



దారూరు: రావణాసురిడి దహనం



బొంరాస్‌పేట: జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



పరిగి: అమ్మవారి నిమజ్జనంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్ తదితరులు



మోమిన్‌పేట: టేకులపల్లిలో భక్తుల కోలాటం



కొడంగల్: కాళికామాతకు పల్లకీ సేవ



పూడూరు: అంగడిచిట్టంపల్లిలో..

కొట్టుకుపోయిన రహదారి



నందిగామ నుంచి వీర్లపల్లికి వెళ్లే రహదారి ఇలా..

- నందిగామ, వీర్లపల్లి రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం
- తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని వినతి
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ నుంచి వీర్లపల్లికి వెళ్లే రహదారిలోని వాగుపై ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయింది. దీంతో నెలరోజుగా రహదారి మీదుగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో నందిగామ నుంచి వీర్లపల్లికి వెళ్లాలన్నా, రావాలన్నా అప్పారెడ్డి గూడ, చంద్రాయన్‌గూడ చౌరస్తా మీదుగా వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వీర్లపల్లి నుంచి నందిగామకు రావాలంటే సుమారు 4కిలో మీటర్ల దూరం ఉంది. కానీ ప్రస్తుతం రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో అప్పారెడ్డి గూడ, చంద్రాయన్‌గూడ చౌరస్తా మీదుగా వెళ్లేందుకు సుమారు 8కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. నెలరోజులుగా రోడ్డు తెగిపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోయినా సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులైన చేయించలేకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి


చేవెళ్ల: మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డిని బీఆర్‌ఎస్ మండల నాయకులు ఆదివారం కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ పి.కృష్ణారెడ్డి, మండల నాయకులు ప్రభాకర్, మాదవ్‌రెడ్డి, ఎల్లయ్య, నరేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, గని, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆనందంగా..

మొయినాబాద్‌రూరల్: దసరాను సంతోషంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే సబితారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. దసరాను పురస్కరించుకొని పార్టీ అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన పలువురు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విజేతలకు బహుమతుల అందజేత

కేశంపేట: దసరా పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో వివిధ యువజన సంఘాల సభ్యులు కలిసి పురుషులు, మహిళలకు వేర్వేరుగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు రెండురోజులుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగాయి. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో షాద్‌నగర్‌కు చెందిన జట్టు గెలుపొందగా 20వేల నగదును గ్రామానికి చెందిన గుండ్రాతి రమణయ్యగౌడ్, రెండో బహుమతి కేశంపేట జట్టు గెలుపొందగా కోడుపర్తి శ్రీకాంత్‌రెడ్డి 10వేల నగదు బహుమతిని అందించారు. అదేవిధంగా మహిళల విభాగంలో నల్గొండ జట్టు ప్రథమ స్థానంలో నిలువగా తలసాని పవన్‌కుమార్‌రెడ్డి 15వేల నగదు, రెండో జట్టుగా తలకొండపల్లి నిలువగా ఎండీ.లాయఖ్ 7500ల నగదును, మూడోస్థానంలో నిలిచిన మహబూబ్‌నగర్ జిల్లా గుడుమూల్ గ్రామానికి చెందిన జట్టుకు 5వేలను గ్రామరెడ్డి సంఘం, నాలుగో స్థానంలో ఆత్మకూర్ జట్టు నిలువగా మూడు వేల నగదును ఎండీ నజీర్‌లు అందించారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి టీషర్టులను అందించారు. క్రీడా ఏర్పాట్లకు శతాబ్ది టౌన్‌షిప్ యజమాని కాసు శ్రీనివాస్‌రెడ్డి 50వేలను అందించారు. అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి, పల్లె ఆనంద్‌కుమార్‌లు 5వేల చొప్పున ఆర్థిక సాయం అందించి క్రీడాకారులను ప్రోత్సాహించారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు నిర్వహకులు శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తలసాని వెంకట్‌రెడ్డి, యెన్నం శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

అమ్మవారి చీరల వేలం



కొడంగల్ రూరల్: భక్తులకు చీరలను అందజేస్తున్న కమిటీ సభ్యులు

పోటీపడి దక్కించుకున్న భక్తజనం

కొడంగల్ రూరల్: దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి అలంకరించిన చీరలను, నిర్వాహకులు వేలం పాట వేయగా.. భక్తులు పోటీపడి దక్కించుకున్నారు. సిటీజన్ క్లబ్ ఆవరణలో ప్రతిష్ఠించిన అమ్మవారికి తొలి రోజు అలంకరించిన చీరను రూ.9 వేలకు వెంకటయ్య, రెండో రోజు మున్సిపల్ మహేశ్ రూ.9 వేలకు, మూడో రోజు విజయకుమార్ రూ.9,500 లకు, నాలుగో రోజు సందేష్‌కుమార్, 5వ రోజు శ్రీకాంత్ 13,500లకు, 6వ రోజు శ్రీలత 14,100లకు, 7వ రోజు ఎన్కెపల్లి యాదిరెడ్డి 13,001లకు, 8వ రోజు మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి 27,001లకు, 9వ రోజు గాంధీనగర్ శ్రీనివాస్ 19,001లకు, 10వ రోజు మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి 23,001లకు చీరలను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ పరిరక్షణ గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, అధ్యక్షుడు కె.లక్ష్మీనారాయణ గుప్తా భక్తులకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో రవీందర్‌నాయక్, మహేశ్, ప్రవీణ్‌కుమార్, డీడీఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జయతీర్థాచారి, విశ్రాంత ఉపాధ్యాయుడు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్: భక్తుడికి చీరను అందజేస్తున్న నిర్వాహకులు

రూ.75 వేలకు..

దౌల్తాబాద్: మండల పరిధి బిచ్చాల గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు అలంకరించిన చీరను వేలం పాటలో చెన్నకేశవులుగౌడ్ రూ.75వేలకు దక్కించుకున్నారు. అనంతరం కమిటీ నిర్వాహకులు చెన్నకేశవులుకు సన్మానం చేసి, చీరకు అందజేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

యాలాల: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి, ప్రభుత్వ సాయం అందేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.